20 నుంచి ఎస్డీఎల్సీ ఈ సైన్స్ కోర్సుల పరీక్షలు

హనుమకొండ చౌరస్తా, మార్చి 3 : కేయూ దూరవిద్య కేంద్రం ఎమ్మెస్సీ మొదటి ఏడాది బాటనీ, కెమిస్ట్రీ, జువాలజీ, ఫిజిక్స్ పరీక్షలు ఈ నెల 20 నుంచి నిర్వహిస్తామని పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ శ్రీరామోజు నరసింహాచారి, ఎస్డీఎల్సీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, అదనపు పరీక్షల నియంత్రణాధికారి నరేందర్ ప్రకటించారు. 20, 22, 26, 28 తేదీల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల పరీక్షలు ఉంటాయని వెల్లడించారు.

'విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి'

పర్వతగిరి, మార్చి 3: విద్యార్థులు మానసిక వికాసంతో జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని సైకాలజిస్టు, మోటివేషనల్ స్పీకర్ సత్య అన్నారు. మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో ఆదివారం విద్యార్థులు, తల్లిదండ్రులకు మానసిక వికాసం, సమాజంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాజేందర్, హాస్టల్ వార్డెన్ కంజర్ల రవికుమార్, సిబ్బంది రాజు, సంతోష్, సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న శ్రీనివాస్‌రావు

తాగునీటి సమస్య పరిష్కరించుకోవాలి

ఆత్మకూరు, మార్చి 3 : వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించుకోవాలని మిషన్ భగీరథ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాస్‌రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం మండలంలోని గూడెప్పాడ్ గ్రామాన్ని తనిఖీ చేశారు. గ్రామంలో తాగునీటి సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాగా, గ్రామంలో 499 నల్లా కనెక్షన్లు ఉన్నాయని పంచాయతీ కార్యదర్శి క్రాంతి వివరించారు. కార్యక్రమంలో డీఈ చంద్రు, ఏఈ సతీశ్ పాల్గొన్నారు.

IN THE COURT OF LAND ACQUISITION REHABILITATION AND RESETTLEMENT AUTHORITY: AT HYDERABAD
I.A. NO. 77 of 2024
IN
L.A.O.P. NO. 287 of 2022
Between: Porika Raju S/o Madhu
--LR's : Porika Ramsingh, S/o Late P. Raju, R/o H.No: 31-2-38, Komatipally, Hanumakonda. ...Claimant No. 2(11)
AND
The Land Acquisition Officer / Revenue Divisional Officer, Hanumakonda.
.....Referral Authority
Routhu Rajender, R/o. H.No: 55-3-352/5, Bheemaram, Hasanparthy (M) of Hanumakonda District. ...Claimant No. 5
Take notice that, the Hon'ble Authority passed orders in I.A.No.77/2024 dated 29-02-2024 issuing the present notice to you by way of paper publication. Hence I hereby informing you should come and present before the Hon'ble Authority on 20-03-2024 at about 10.30 A.M. either by person or through your counsel without fail; otherwise the Hon'ble Authority will be take appropriate steps against you. Hence to take notice accordingly.
Sd/- M.SRAVAN KUMAR REDDY
Advocate, office at Flat No: 402, 5th floor,Kranthi Towers, Barkathpura, Hyderabad, T.S. Cell: 9666665507.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, SYED SAJID, S/o. SYED SADIQ (New Name), previously called SYED SAJED, S/o. SYED SADIQ (Old Name), R/o. 9-68, Vill. Tatikonda, Mdl. Ghanpur (Station), Dist. Jangaon(New), Warangal (Old), T.S., India. and solemnly declare

HMDA & RERA PLOTS

★3-5 సంవత్సరాలలో Future City భువనగిరిలో 200 ఎ।। AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456.
NT-320386

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556
9182777557 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777554 JANGAON
9182777565

పరకాల : చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే రేవూరి

శాయంపేట : పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే గండ్ర

వరంగల్ చౌరస్తా: పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్లు తాళ్ల రవి, రాధారాణి

పిల్లలకు పోలియో చుక్కల పంపిణీ

- రెండు జిల్లాల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం
- చిన్నారులకు చుక్కలు వేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు

పోచమ్మమైదాన్: దేశాయిపేటలో పీహెచ్‌సీలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ : రెడ్‌క్రాస్‌లో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: వరంగల్, హనుమకొండ జిల్లాల వ్యాప్తంగా ఆదివారం 0-5 ఏళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. వరంగల్ దేశాయిపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వరంగల్ కలెక్టర్ పీ ప్రావీణ్య చిన్నారులకు పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ, అడిషనల్ డీఎంహెచ్‌వో గోపాల్‌రావు, ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రకాశ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భరత్‌కుమార్, మాస్ మీడియా అధికారి అనిల్, తహసీల్దార్ ఎండీ ఇక్బాల్ పాల్గొన్నారు. పరకాలలోని ప్రభుత్వ దవాఖానలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అలాగే, శాయంపేట మండలంలోని మాందారిపేట స్టేజీ వద్ద పల్స్‌పోలియో కార్యక్రమాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. కాగా, సుబేదారిలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆవరణలో, నగరంలోని 49వ డివిజన్ ప్రకాశ్‌రెడ్డిపేట ఐడియల్ హై స్కూల్ ప్రాంగణంలో పల్స్ పోలియో కార్యక్రమానికి రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అలాగే, అన్ని డివిజన్లు, మండలాల్లో స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు.

భార్య మందలించిందని భర్త ఆత్మహత్య

సంగెం, మార్చి 3 : భార్య మందలించిందని ఒడిశా కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో ఆదివారం జరిగింది. ఎస్సై నరేశ్ కథనం ప్రకారం.. మండలంలోని ఆశాలపల్లి శివారులోని ఇటుక బట్టీల్లో ఒడిశా రాష్ట్రానికి చెందిన కళాకాను పుటేల్(62) తన కుటుంబంతో పాటు పనిచేయడానికి డిసెంబర్‌లో వచ్చాడు. ఈ నెల 2న కూలి డబ్బులను కళాకాను పుటేల్ ఇంట్లో ఇవ్వకుండా మద్యం తాగేందుకు ఖర్చు చేశాడు. దీంతో అతడి భార్య జమున మందలించింది. మనస్తాపం చెందిన పుటేల్ ఆదివారం ఉదయం బహిర్భూమికి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఇటుక బట్టీల చుట్టూ వెతికారు. నేల సూరయ్య వ్యవసాయ భూమిలోని చెట్టుకు ఉరేసుకుని ఉన్నాడు. వెంటనే అతడిని ఎంజీఎం దవాఖానకు తరలించగా, పరీక్షించిన వైద్యులు మృతిచెందాడని తెలిపారు. కుమారుడు ఉమాకాంత్ పుటేల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రమాదవశాత్తు వృద్ధుడి మృతి

గీసుగొండ, మార్చి 3 : ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని అనంతారంలో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ధనేకుల నరసింహారావు(70)కు సొంత ఇళ్లు లేకపోవడంతో గ్రామ శివారులోని చర్చి వద్ద ఒక రూమ్‌లో ఉంటున్నాడు. శనివారం రాత్రి అతడి చిన్న కుమారుడు శ్రీనివాస్ భోజనం పెట్టి వెళ్లాడు. తిరిగి వచ్చేసరికి తండ్రి సజీవదహనమై ఉండడాన్ని గమనించిన కుమారుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నరసింహారావుకు బీడీ తాగే అలవాటు ఉందని, ఈ క్రమంలో నిప్పు రవ్వలు అతడి దుస్తులకు అంటుకుని మృతిచెంది ఉంటాడని పోలీసులు తెలిపారు. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ బాబులాల్ తెలిపారు.

మట్టిని తరలిస్తున్న టిప్పర్ల సీజ్

సంగెం, మార్చి 3 : మట్టిని అక్రమంగా తరలిస్తున్న రెండు టిప్పర్లను సీజ్ చేసినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. అనుమతులు లేకుండా తీగరాజుపల్లి గ్రామం నుంచి మట్టి లోడుతో వస్తున్న రెండు టిప్పర్లను తిమ్మాపురం గ్రామంలో ఆదివారం హెడ్‌కానిస్టేబుల్ చందర్‌రావు పట్టుకున్నాడు. టిప్పర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పాలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

తృటిలో తప్పిన పెను ప్రమాదం

పాలాల్లోకి వెళ్లిన బస్సు

చెన్నారావుపేట, మార్చి 3: ఆర్టీసీ బస్సు పొలాల్లోకి దూసుకెళ్లిన ఘటన మండలంలో జరిగింది. ప్రయాణికుల కథనం ప్రకారం.. మండలంలోని బోజెర్వు గ్రామానికి 48 మంది ప్రయాణికులతో నర్సంపేట నుంచి ఆర్టీసీ బస్సు బయల్దేరింది. తిమ్మరాయిన్‌పహాడ్ శివారులోకి రాగానే అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఒకరు స్వల్పంగా గాయపడ్డారు. ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడ్డారు. జరిగిన ఘటనపై నర్సంపేట డిపో మేనేజర్ స్పందిస్తూ రోడ్డుపై భారీ గుంతలు ఉండడంతో బస్సు అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లినట్లు తెలిపారు.

శివానంద కల్చరల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

శిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్

పోచమ్మమైదాన్, మార్చి 3: ప్రజా సేవలో శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. ములుగు రోడ్డులోని సప్తధామంలో ఏర్పాటు చేసిన ఉచిత మైగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ట్రస్ట్ బండారు సాయి నారాయణ, సదాశివుడు, రాంచందర్, ఉమాశంకర్ పాల్గొన్నారు.

'లింగన్న మరణం బాధాకరం'

గిర్మాజీపేట, మార్చి 3: తెలంగాణ ఉద్యమంలో తనతోపాటు పాల్గొన్న డాక్టర్ కూరపాటి లింగమూర్తి మరణం బాధాకరమని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ అన్నారు. చార్‌బౌళిలోని పద్మశాలీ కల్యాణ మండపంలో గుండు చంద్రమౌళి అధ్యక్షతన ఆదివారం లింగన్న సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. ప్రకాశ్ పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఎంపికైన నూతన కార్యవర్గం, ఇంజినీర్లు

పీఆర్ ఇంజినీర్స్ నూతన కార్యవర్గం

హనుమకొండ, మార్చి 3 : తెలంగాణ పంచాయతీరాజ్ ఇంజినీర్స్ అసోసియేషన్ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం జడ్పీలో రాష్ట్ర అధ్యక్షుడు సూర్యప్రకాశ్, కార్యదర్శి వెంకట్‌రెడ్డి, సలహాదారుడు అబ్బు శ్రీనివాస్ అధ్యక్షతన ఎన్నికలు జరిగాయి. నూతన అధ్యక్షుడిగా సంకటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సూర్యప్రకాశ్, కోశాధికారిగా అట్ల శ్రీదేవి, ఉపాధ్యక్షులుగా లింగారెడ్డి, పున్నమి క్రాంతి, సంయుక్త కార్యదర్శులుగా అశ్విన్‌కుమార్, మహేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రమణి, టెక్నికల్ సెక్రటరీగా మనీశ్ ఎన్నికయ్యారు.

మల్లికుదుర్ల పాఠశాలలో అ'పూర్వ' సమ్మేళనం

- 47ఏళ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు
- నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న ఎమ్మెల్యే పల్లా



మిత్రులతో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

వేలేరు, మార్చి 3 : చిన్నప్పుడు మిత్రులతో కలిసి చదువుకున్న రోజులను గుర్తుచేసుకుంటూ, తనకు విద్య నేర్పిన గురువులను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సన్మానించారు. మండలంలోని మల్లికుదుర్ల ప్రభుత్వ పాఠశాలలో 1976-77 సంవత్సరంలో 7వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 47 ఏళ్ల తర్వాత ఆదివారం కలుసుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి విశిష్ట అతిథిగా వేలేరు మండలం సోడషపల్లి వాస్తవ్యులు, జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తోటిమిత్రులు ఆయన్ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అప్పట్లోనూ మధ్యాహ్న భోజన వసతి ఉండేదని, ఎక్కువగా గోధుమ రవ్వతో అందించారని తెలిపారు. గతంలో గురువులు చెప్పింది శ్రద్ధగా వినే వాళ్లమని చెప్పారు. మల్లికుదుర్ల ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గురువులు పల్లా జనార్దన్‌రెడ్డి, యాదవరెడ్డిని శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందించారు. తోటి విద్యార్థులు తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, గురువులతో అనుబంధాలను గుర్తుచేసుకుంటూ సంతోషంగా గడిపారు. పాఠశాల హెచ్ఎం జయసాగర్, పీఈటీ సుమలత, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నిఖార్సయిన ఉద్యమకారుడు నల్లెల రాజయ్య

నల్లెల్ల రాజయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కవులు, రచయితలు, దివ్యాంగ నాయకులు

హనుమకొండ, మార్చి 3 : నిఖార్సైన ఉద్యమకారుడు, దివ్యాంగులు జేఏసీ నాయకుడు నల్లెల్ల రాజయ్య అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం సుబేదారిలోని ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బిల్ల మహేందర్ అధ్యక్షతన రాజయ్య సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారుడుగా, పర్యావరణ ప్రేమికుడుగా, పౌర స్పందన వేదిక బాధ్యుడిగా, దివ్యాంగుల హక్కుల నాయకుడిగా రాజయ్య చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమ పోరాటంలో పాల్గొనారని, వరంగల్ రచయితల సంఘం ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం నింపాడని కొనియాడారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ బన్న ఐలయ్య, దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కే హబీబ్‌మియా, లక్ష్మయ్య, బోనగిరి రాములు, లక్కిరెడ్డి సత్యం, శంకర్ నాయక్, తిరుపతి, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, అనిశెట్టి రజిత, రామలక్ష్మి, జిల్లా సంక్షేమాధికారి మధురిమ, పౌరస్పందన వేదిక అధ్యక్షుడు శంకర్‌రావు, డాక్టర్ శ్యామల, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర కార్యదర్శి జోగు అంజయ్య పాల్గొన్నారు.

నల్లబెల్లి పీహెచ్‌సీ

నల్లబెల్లి వైద్యాధికారి జాడెక్కడ?!

నల్లబెల్లి, మార్చి 3 : అప్‌స్కాండెడ్ వైద్యాధికారి జాడెక్కడని మండల ప్రజలు వైద్య ఆరోగ్య శాఖను ప్రశ్నిస్తున్నారు. నల్లబెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 2022 జనవరిలో డాక్టర్ జయకృష్ణ రాజన్ విధుల్లో చేరారు. చేరిన మరుసటి రోజు నుంచి ఇప్పటి వరకు దవాఖానలో విధులు నిర్వర్తించిన దాఖలాలు లేవని మండల ప్రజలతోపాటు వైద్యాధికారులు వాపోతున్నారు. ఈ విషయమై డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాశ్‌ను వివరణ కోరగా.. 'వైద్యాధికారి జయకృష్ణ రాజన్ డ్యూటీలో చేరిన నుంచి అప్‌స్కాండెడ్‌లో ఉన్నది వాస్తవమే. రెండేళ్ల నుంచి విధులకు హాజరు కాకపోవడం వల్ల ఆయనపై చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌కు సరెండర్ చేశాం. 15 రోజుల్లో సంబంధిత డాక్టర్ సమాధానం ఇవ్వాలని ఆదేశిస్తూ రాష్ట్ర డీఏ కార్యాలయం అతడి ఇంటికి నోటీసులు పంపింది. ఇదే కాపీని నల్లబెల్లి పీహెచ్‌సీకి సైతం పంపించారు. అతడికి సమాచారం ఇచ్చేందుకు అధికారులు ప్రయత్నించినా ఫలితం లేదు. రాష్ట్ర డీఏ కార్యాలయం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి' అన్నారు.

నాలుగో రోజుల ఆదాయం రూ.10.32కోట్లు

వరంగల్, మార్చి 3: మేడారం మహాజాతర హుండీల ఆదాయం రూ.10కోట్లు దాటింది. నాలుగు రోజుల్లో 405 హుండీలు లెక్కించగా రూ.10కోట్ల 32లక్షల 3వేల ఆదాయం వచ్చింది. ఇంకా 113 హుండీలను లెక్కించాల్సి ఉంది. ఆదివారం నాలుగో రోజు రూ.71లక్షల 67వేలు వచ్చినట్లు దేవాదాయశాఖ అధికారులు వెల్లడించారు. ఈ ఆదాయాన్ని దేవాదాయశాఖ అధికారులు హెచ్‌డీఎఫ్‌సీ, యూనియన్, కెనరా బ్యాంకుల్లో జమ చేశారు. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత రావు, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత, మేడారం జాతర ఈవో రాజేంద్రం, మేడారం జాతర పూజారుల పర్యవేక్షణలో హుండీల లెక్కింపు ప్రకియ కొనసాగింది.

మహాశివరాత్రి సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాకేశ్‌రెడ్డి

వరంగల్‌చౌరస్తా, మార్చి 3: మహాశివరాత్రిని పురస్కరించుకొని ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టనున్న మహాశివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం పోస్టర్‌ను ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేశ్‌రెడ్డి ఆదివారం వరంగల్ స్టేషన్‌రోడ్డులో ఆవిష్కరించారు. ఈ నెల 8న హనుమకొండ హయగ్రీవాచారి గ్రౌండ్‌లో సాంస్కృతిక సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షుడు బొమ్మ నాగరాజు, 2వ డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్, కోఆర్డినేటర్ కత్తుల అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నింటినీ అమలు చేస్తాం : ఎమ్మెల్యే రేవూరి

పరకాల/గీసుగొండ/సంగెం, మార్చి 3 : ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు హామీలో భాగంగా ఆదివారం పట్టణంలో జీరో బిల్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నట్లు చెప్పారు. అలాగే, గీసుగొండ మండలం కోనాయిమాకులతోపాటు సంగెం మండలం గవిచర్ల గ్రామాల్లో గృహజ్యోతి పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో గీసుగొండ ఎంపీపీ సౌజన్య, సంగెం ఎంపీపీ కందకట్ల కళావతి, ఎస్ఈ మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

వైభవంగా శివలింగ ప్రతిష్ఠాపనోత్సవం

దామేశ్వరాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

దామెర, మార్చి 3 : మండల కేంద్రంలోని దామేశ్వరాలయంలో శివలింగ ప్రతిష్ఠాపనోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. శివం ట్రస్ట్ చైర్మన్ బిల్లా రమణారెడ్డి ఆధ్వర్యంలో భద్రకాళీ దేవస్థాన ప్రధాన అర్చకుడు భద్ర కాళీ శేషు, విజయవాడ గన్నవరం భువనేశ్వరి పీఠాధిపతి కమలానంద భారతీ విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రాణప్రతిష్ఠ చేశారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి పూజలు చేశారు. కార్యక్రమంలో ముద్దసాని సహోదర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, అర్చకులు గణేశ్‌శర్మ, రాజవరన్‌శర్మ, సుబ్బయ్యశర్మ పాల్గొన్నారు.

బీకేరెడ్డి కాలనీలో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాయిని

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

హనుమకొండ/నయీంనగర్/న్యూశాయంపేట/హనుమకొండ చౌరస్తా, మార్చి 3 : నగరంలోని 51వ డివిజన్ బీకే రెడ్డి కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం, అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. వాటర్ ట్యాంక్ నుంచి బీకే రెడ్డి కాలనీ వరకు రూ.40 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు నాయిని లక్ష్మీరెడ్డి, తౌటిరెడ్డి రవీందర్‌రెడ్డి, వినయ్‌రెడ్డి, మానుపాటి శ్రీనివాస్, జాఫర్, అష్టల్, పాపిరెడ్డి పాల్గొన్నారు. అలాగే, 57వ డివిజన్‌లోని అశోకకాలనీలో రూ.50లక్షలతో సీసీరోడ్లు, డ్రైనేజీ, విద్యానగర్‌లో రూ.5లక్షలతో సీసీ రోడ్డు, సమ్మయ్యనగర్‌లో రూ.7లక్షలతో కల్వర్టు నిర్మాణానికి ఎమ్మెల్యే నాయిని శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్ స్వరూప, బంక సరళా యాదవ్, సతీశ్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, సోమేశ్వర్, రామ్‌రెడ్డి, యాకయ్య, వీరయ్య, సదయ్య పాల్గొన్నారు. కాగా, ఫాతిమానగర్‌లోని బాల వికాసలో ఆలిండియా గ్రామీణ తపాల ఉద్యోగుల మహాసభ రెండో రోజు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. రైల్వే పెన్షనర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ర యాదవరెడ్డి, కాయిత ఇంద్రసేనారెడ్డి, జనార్దన్, బొద్దుల వెంకటేశ్వర్లు, మర్రి కొమురారెడ్డి, కుర్సపల్లి రవీందర్ పాల్గొన్నారు. కాగా, పల్స్‌పోలియోలో భాగంగా హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన (జీఎంహెచ్) ఆవరణలో పిల్లలకు ఎమ్మెల్యే నాయిని పోలియో చుక్కలు వేశారు. కార్పొరేటర్ పోతుల శ్రీమన్నారాయణ, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, జీఎంహెచ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, ఆర్ఎంవో సారంగం పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తకు పెద్ది పరామర్శ

పరామర్శిస్తున్న పెద్ది

నర్సంపేటరూరల్, మార్చి 3: చంద్రయ్యపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. గ్రామానికి చెందిన పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి మామిడి ఐలయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. పెద్ది ఆదివారం ఐలయ్య ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు.

టీఎన్జీవోస్ కాలనీ కమిటీ ఎన్నిక

మడికొండ, మార్చి 3: మడికొండలోని టీఎన్జీవోస్‌కాలనీ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెట్టెం సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా నల్ల సతీశ్‌కుమార్, కోశాధికారిగా బిల్ల లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యక్షులుగా పల్లపు శ్రీనివాస్, రాఘవరెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా చందు, శంకరయ్య ఎన్నికయ్యారు.

ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే దొంతి

24 గంటల విద్యుత్ అందించడమే లక్ష్యం

నల్లబెల్లి/నర్సంపేట, మార్చి 3: వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బజ్జుతండాలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. యాసంగిలో పంటలు సాగు చేసిన రైతులు అధైర్య పడొద్దన్నారు. రంగాయ చెరువు ఆయకట్టు కింద రైతులు 800 ఎకరాల్లో వరి సాగు చేశారని, చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. అలాగే, నర్సంపేట పట్టణంలో గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించి వినియోగదారులకు జీరో కరెంట్ బిల్లులు అందించారు.

పల్లె ప్రకృతి వనం.. కళా విహీనం

- ఎండిపోతున్న మొక్కలు
- చెరిగిపోతున్న ఆనవాళ్లు
- పట్టించుకోని అధికారులు



అపరిశుభ్రంగా మారిన పల్లె ప్రకృతి వనం, (